ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 31.12.2024 సమయం. 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో గత రాత్రి PSLV C 60 రాకెట్ ద్వారా ఆంధ్రప్రదేశ్ లోని శ్రీహరికోట అంతరిక్ష కేంద్రం నుంచి రెండు ఉపగ్రహాలను తక్కువ భూ కక్ష్యలోకి విజయవంతంగా ప్రవేశపెట్టింది.
2. 'వివాద్ సే విశ్వాస్ పథకం' గడువును కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు 31 డిసెంబర్, 2024 నుండి జనవరి 31, 2025 వరకు పొడిగించింది.
3. భారత్ – నేపాల్ 18వ విడత సైనిక విన్యాసాలు ఈ రోజు రూపందేహి లో ప్రారంభమవుతాయి.
4. హాకీ ఇండియా లీగ్‌లో నిన్న రాత్రి డిఫెండింగ్ ఛాంపియన్ కళింగ లాన్సర్స్ పై యుపి రుద్రస్ 3-1 తేడాతో విజయం సాధించింది.

...................................................

**RUSSIA UKRAINE PRISONERS**

యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (UAE) మధ్యవర్తిత్వం వహించిన ఒప్పందంలో రష్యా- ఉక్రెయిన్ వందలాది మంది యుద్ధ ఖైదీలను పరస్పరం అప్పగించుకున్నాయి. తమ వద్ద బంధీలుగా ఉన్న 150 మంది ఉక్రెయిన్ సైనికులను సమాన సంఖ్యలో రష్యన్ సైనికుల కోసం ఇచ్చిపుచ్చుకున్నట్టు రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. తమ దేశానికి చెందిన 189 మంది యుద్ధ ఖైదీలు స్వదేశానికి చేరుకున్నారని ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెంక్సీ తెలిపారు. విడుదలైన వారిలో "అజోవ్‌స్టాల్, మారియుపోల్," చెర్నోబిల్ అణు విద్యుత్ ప్లాంట్

, స్నేక్ ఐలాండ్ రక్షక యోధులు కూడా ఉన్నారని ఆయన తెలిపారు. 2022 మే లో, ఆగ్నేయ ఉక్రేనియన్ ఓడరేవు నగరమైన మారియుపోల్‌ను జయించటానికి నెలల తరబడి జరిగిన యుద్ధం తర్వాత రష్యా విజయాన్ని ప్రకటించుకుంది. నగరంలోని అజోవ్‌స్టాల్ స్టీల్ ప్లాంట్‌ను రక్షించేందుకు కృషి చేసిన చివరి యోధులు ఆ సమయంలో లొంగిపోయారు. 2022 ఫిబ్రవరి లో ఉక్రెయిన్‌పై దాడి చేసిన ప్రారంభంలో రష్యా దళాలు దేశం వాయువ్య ప్రాంతంలో చెర్నోబిల్‌ను స్వాధీనం చేసుకుని; ఆ తరువాత ప్లాంట్‌పై నియంత్రణను దాని ఉద్యోగులకు అప్పగించారు. 2022లో స్నేక్ ఐలాండ్‌ను కూడా స్వాధీనం చేసుకుని ఉక్రేనియన్ సైనికులను యుద్ధ ఖైదీలుగా నిర్బధించారు. అనంతరం రష్యన్ బందీలను విడిచిపెట్టడం కోసం ఈ మార్పిడి చేసుకున్నారు. ఇరుదేశాల ఘర్షణ ప్రారంభమైనప్పటి నుండి కైవ్‌తో చేసుకున్న ఒప్పందాలలో భాగంగా సైనికులు, పౌరులతో సహా 3,956 మందిని ఇప్పటివరకు మాస్కో విడుదల చేసిందని ఉక్రెయిన్ తెలిపింది. NSD

## REV. NT. ISRO SPADEX LAUNCH

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో గత రాత్రి PSLV C 60 రాకెట్ ద్వారా ఆంధ్రప్రదేశ్ లోని శ్రీహరికోటలోని అంతరిక్ష కేంద్రం నుంచి రెండు ఉపగ్రహాలను తక్కువ భూ కక్ష్యలోకి విజయవంతంగా ప్రవేశపెట్టింది. తదుపరి చర్యలో భాగంగా భూ గురుత్వాకర్షణపై వివిధ శాస్త్ర ప్రయోగాలు చేసేందుకు POEM 4 ప్లాట్‌ఫారమ్ క్రింద 24 వేరు చేయని పేలోడ్‌లను ISRO యాక్టివేట్ చేస్తుంది. డాకింగ్, అన్‌డాకింగ్‌లో ఈ ఉప్రగహాల సామర్థ్యాలను పరీక్షించడానికి ఈ ప్రయోగం దోహదపడుతుంది. నిన్న రాకెట్ ను విజయవంతంగా ప్రయోగించిన తర్వాత, రెండు ఉపగ్రహాల ప్యానెల్‌లను విజయవంతంగా తెరిచినట్లు ఇస్రో చైర్మన్ ఎస్ సోమనాథ్ తెలియజేశారు.

NSD

## CBDT - EXTENSION

'వివాద్ సే విశ్వాస్ పథకం' గడువును కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు (CBDT) 31 డిసెంబర్, 2024 నుండి జనవరి 31, 2025 వరకు పొడిగించింది. ఇందువల్ల పథకంలో పేర్కొన్న

విధంగా చెల్లించాల్సిన పన్ను మొత్తాన్ని నిర్ధారించుకోవడానికి పన్ను చెల్లింపుదారులకు అదనపు సమయాన్ని ఇస్తుంది. 2024 బడ్జెట్ ప్రసంగంలో, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఆదాయపు పన్ను శాఖతో వివాదాలను పరిష్కరించుకోవడానికి పన్ను చెల్లింపుదారులకు 'వివాద్ సే విశ్వాస్' పథకాన్ని ప్రకటించిన సంగతి తెలిసిందే. వివాదాస్పద మొత్తాన్ని నిర్దిష్ట శాతంతో పాటు చెల్లించడం ద్వారా పన్ను చెల్లింపుదారులు తమ బకాయి పన్ను వివాదాన్ని పరిష్కరించుకోవడానికి ఈ పథకం దోహదపడుతుంది.

NSD

## HOCKEY INDIA LEAGUE

హాకీ ఇండియా లీగ్‌లో నిన్న రాత్రి డిఫెండింగ్ ఛాంపియన్ కళింగ లాన్సర్స్ యుపి రుద్రస్ 3-1 తేడాతో విజయం సాధించింది. లాన్సర్స్ తరఫున ఎన్రిక్ గొంజాలెజ్ ఏకైక స్కోరర్ గా నిలిచారు. 45వ నిమిషంలో కేన్ రస్సెల్ పెనాల్టీ కార్నర్‌ను గోల్‌గా మార్చడానికి ముందు 13వ నిమిషంలో గొంజాలెజ్ లాన్సర్స్ ను ఫీల్డ్ స్ట్రైక్ ద్వారా ముందంజలో ఉంచాడు.  కాగా 50వ నిమిషంలో సుదీప్ చిర్మాకో గోల్ చేసి UP రుద్రాస్‌కు 2-1 ఆధిక్యాన్ని అందించాడు. ఆట చివరి నిమిషంలో రస్సెల్ మరో పెనాల్టీ కార్నర్‌ను గోల్‌గా మార్చాడు.

యుపి రుద్రాస్ కీపర్ జేమ్స్ మజారెలో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును అందుకున్నారు. ఈ విజయం రుద్రస్‌ను హెచ్ఐఎల్ 2024-25 పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేర్చింది.  ఈరోజు రూర్కెలాలో హైదరాబాద్ తూఫాన్స్ తో ఢిల్లీ ఎస్‌జీ పైపర్స్ తలపడనున్నారు. మ్యాచ్ రాత్రి 8:15 గంటలకు ప్రారంభమవుతుంది.

NSD

## BANGLADESH MYANMAR

బంగ్లాదేశ్ – మయన్మార్ మధ్య ఉన్న 271 కిలోమీటర్ల సరిహద్దుపై మయన్మార్ ప్రభుత్వంతోనూ, ఆ సరిహద్దు పై నియంత్రణ సాధించిన తిరుగుబాటు అరకాన్ ఆర్మీ (AA) తోనూ సంప్రదింపులు జరుపుతున్నట్లు బంగ్లాదేశ్ లో ప్రొఫెసర్ ముహమ్మద్ యూనస్

నేతృత్వంలోని మధ్యంతర ప్రభుత్వం తెలిపింది. మయన్మార్ సరిహద్దులో ఉన్న ఆగ్నేయ ప్రాంతమైన టెక్నాఫ్‌ను సందర్శించిన సందర్భంగా బంగ్లాదేశ్ అంతరింగిక వ్యవహారాల సలహాదారు విశ్రాంత లెఫ్టినెంట్ జనరల్ జహంగీర్ ఆలం చౌదరి విలేకరులతో మాట్లాడుతూ ఆ దేశాన్ని మయన్మార్ ప్రభుత్వం నడుపుతున్నప్పటికి 271 కిలోమీటర్ల సరిహద్దు మొత్తం ఇప్పుడు అరకాన్ ఆర్మీ ఆధీనంలో ఉందని చెప్పారు. కాబట్టి సరిహద్దు పరిస్థితులపై బంగ్లాదేశ్ ఇరుపక్షాలతో సంప్రదింపులు జరుపుతోందని ఆయన తెలిపారు. బంగ్లాదేశ్ భద్రతా బలగాలు సరిహద్దులో తమ విధులను జాగ్రత్తగా నిర్వహిస్తున్నాయని, ఇంకా ఎలాంటి సమస్యలు ఎదురుకాలేదని చౌదరి చెప్పారు. NSD

**భారత్ – నేపాల్**

నేపాల్ లోని రూపందేహి లో ఈ రోజు భారత్ – నేపాల్ 18వ విడత సైనిక విన్యాసాలు ప్రారంభమవుతాయి. సూర్య కిరణ్ పేరుతో జరిగే ఈ విన్యాసాల్లో అటవీ యుద్ధం విన్యాసాలు, కఠినమైన ప్రాంతాల్లో తీవ్రవాద వ్యతిరేక చర్యలు, ప్రకృతి వైపరీత్య సంయమనంలో మానవతా సహాయం తదితర అంశాలపై ఇరుపక్షాలు దృష్టి సారిస్తారు. NSD

## IT DEPT - DIGI YATRA

పన్ను ఎగవేసేవారిపై DIGI YATRA డాటాను వఉపయోగించనున్నట్టు మాధ్యమంలో వస్తున్న వార్తలను ప్రభుత్వం తోసిపుచ్చింది. ఈ వార్తలు అబద్దపు వార్తలని, ఇందులో నిజం లేదని పౌర విమానయాన మంత్రిత్వశాఖ తెలియజేసింది. భారత ఆదాయపు పన్ను అధికారులతో డీజీ యాత్ర సమాచారాన్ని పంచుకునే ప్రసక్తే లేదని ఆ శాఖ తెలియజేసింది. DIGI YATRA యాప్ లోని యాత్రికుల వివరాలు పూర్తిగా స్వీయ నియంత్రణలో ఉంటాయని, ఈ వివరాలు ప్రత్యేకంగా వినియోగదారు పరికరంలోనే మాత్రమే నిల్వ ఉంటాయని తెలియజేసింది. ఒకవేళ వినియోగదారు DIGI YATRA యాప్ ను Uninstall

చేస్తే సమాచారం మొత్తం Delete అయిపోతుందని కూడా పౌరవిమానయాన శాఖ వివరించింది. NSD

**PAKISTAN ACCIDENT**

పాకిస్తాన్ లో నిన్న జరిగిన వేరు వేరు 2 రోడ్డు ప్రమాదాలలో 16 మంది చనిపోయారు. 22 మంది గాయపడ్డారు. పంజాబ్ ప్రావిన్స్ లోని Attock జిల్లాలో ఒక బస్సు అదుపు తప్పి తలక్రిందులు కావడంతో 10 మంది చనిపోయారు. మరో ఏడుగురు గాయపడ్డారని ఆ దేశ జాతీయ రహదారుల సంస్థ అధికారులు పోలీసులు తెలియజేశారు. మరొక ప్రమాదంలో దక్షిణ సింధ్ ప్రావిన్స్ లోని నౌషారో జిల్లాలో ఒక ప్యాసింజర్ వ్యాన్, ట్రాలీలు ఢీ కొనడంతో ఆరుగురు చనిపోయారు. మరో 15 మంది గాయపడ్డారు. కర్తార్ పూర్ లో ట్రక్కు వేగంగా రావడంతో ఈ ప్రమాదం జరిగిందని సమాచారం. NSD

**REV NIRMALA - PRE BUDGET MEETING**

2025-26 కేంద్ర బడ్జెట్ ను దృష్టిలో పెట్టుకుని ముందుగా జరిపే సంప్రదింపుల్లో భాగంగా కేంద్ర ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాల శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ విద్య, వైద్య రంగ నిపుణులు, ప్రతినిధులతో నిన్న ఢిల్లీలో సమావేశం జరిపారు. ఈ సమావేశంలో ఆర్థిక శాఖ కార్యదర్శి ఆర్థిక వ్యవహారాల విభాగానికి చెందిన కార్యదర్శులు, కేంద్ర ప్రభుత్వానికి ప్రధాన ఆర్థిక సలహాదారు ఆరోగ్య మంత్రిత్వ శాఖ, పాఠశాల విద్య విభాగానికి చెందిన అధికారులు పాల్గొన్నారు. నిన్న ఉదయం నిర్మలా సీతారామన్ పారిశ్రామిక ప్రతినిధులతో కూడా సమావేశం జరిపిన సంగతి తెలిసిందే. 2025-26 బడ్జెట్ ను ఫిబ్రవరి 1వ తేదీన పార్లమెంటులో ప్రవేశపెట్టనున్నారు. ఇదిలా ఉండగా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వరుసగా 8వ సారి కేంద్ర బడ్జెట్ ప్రవేశ పెట్టబోతున్నారు. NSD

## ASSEMBLY

దివంగత మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్‌కు తెలంగాణ శాసనసభ ప్రత్యేక సమావేశం నిన్న ఘనంగా నివాళులర్పించింది. డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.... తెలంగాణ ఏర్పాటులో డాక్టర్ "మన్మోహన్ సింగ్ కీలకపాత్ర పోషించారని అన్నారు. హైదరాబాద్ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో మన్మోహన్ సింగ్ విగ్రహం ఏర్పాటు చేస్తామని తెలిపారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ మన దేశంలో ఆర్థిక సంస్కరణల రూపశిల్పిగా ఖ్యాతి గడించారని ఆయన కొనియాడారు. ఉపాధి హామీ పథకం, ఆర్టీఐ, ఎన్‌హెచ్‌ఆర్‌ఎంను మాజీ ప్రధాన మంత్రి ప్రారంభించారన్నారు. దివంగత నేత డాక్టర్ మన్మోహన్ సింగ్ తెలంగాణకు ఆత్మబంధువుగా నిలిచారని, 60 ఏళ్ల తెలంగాణ కలను సాకారం చేసిన గొప్ప నాయకుడని రేవంత్ రెడ్డి తెలిపారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ కు భారత రత్న ఇవ్వాలని కోరుతూ అసెంబ్లీ తీర్మానం ఆమోదించింది. MSL

## AIIMS - CRITICAL CARE BLOCK

కొత్త ఢిల్లీలోని అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ ఎయిమ్స్ ఆసుపత్రిలోని Trauma Centre లో క్రిటికల్ కేర్ బ్లాక్ ను ఏర్పాటు చేయనున్నట్టు ఆ సంస్థ డైరెక్టర్ యమ్.శ్రీనివాస్ చెప్పారు. నిన్న ఆయన కొత్త ఢిల్లీలో విలేఖరులతో మాట్లాడుతూ... ప్రాణాపాయ వైద్య సహాయం అవసరమైన రోగాలకు తక్షణ వైద్యం అందించేందుకు 200 పడకలు ఈ బ్లాక్ లో సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. ఇందుకోసం అవసరమైన బడ్జెట్ను సమకూర్చినట్టు చెప్పారు. ఈ బ్లాక్ లో సేవలు వచ్చే 2 సంవత్సరాలలో అందుబాటులోకి రానున్నాయని అన్నారు. రోజుకు 7 వందల నుంచి 8 వందల మంది రోగులు వచ్చే ఎయిమ్స్ కి అత్యవసర సేవల విభాగంపై ఇందువల్ల భారం తగ్గుతుందని శ్రీనివాస్ తెలియజేశారు. ఒక referral, Teleconsultation వ్యవస్థ ఏర్పాటుపై కూడా ఎయిమ్స్ కృషి చేస్తున్నదని సంస్థ డైరెక్టర్ వెల్లడించారు. NSD

**SKS::SUSHMA NP-I**
**30.12.2024**
**REV. NT. ISRO SPADEX LAUNCH**

The most reliable powerhorse of ISRO PSLV C 60 successfully deployed two satellites in low Earth orbit shortly after its launch from its spaceport in Sriharikota tonight. In the next manoeuvre ISRO will activate 24 non separating payloads under POEM 4 platform on board to carry out various science experiments on Earth gravity. The deployment of two satellites to demonstrate its capabilities at docking and undocking is a pathbreaking step in demonstrating India's prowess in future human spaceflight and satellite servicing missions. After the successful launch today, the ISRO Chairman S Somnath has informed that the panels of both the satellites have been deployed successfully. In the next few days the two satellites SDX01 called Chaser and SDX02 called Target will travel 20 kms and then the rendezvous and docking process will begin when both satellites will come closer and dock together in space.

PSLV-C60 SpaDeX mission is the fourth PSLV Orbital Experimental Module (POEM) Mission. A total of 24 payloads will be flown in this POEM-4 mission, of which 14 payloads are from ISRO/DOS centres and 10 payloads are from various Non-Government Entities (NGEs) comprising Academia and Start-ups that have been received through IN-SPACe.

**SUDHINDRA/BENGALURU/RNU CHENNAI/MAIL/2253 HRS**

**SHUKLA MP-I**
**31.12.2024**
**IT DEPT - DIGI YATRA**

The government has rejected media reports stating that Digi Yatra data will be used to crack down on tax evaders. The Civil Aviation Ministry has clarified that such reports concerning Digi Yatra are based on unfounded and inaccurate claims. It added that there is no sharing of Digi Yatra passenger data with Indian tax authorities. The Ministry highlighted that the Digi Yatra app follows the Self-Sovereign Identity model, where Personally Identifiable Information and travel credentials are stored exclusively on the user's device, not on any central repository. It further said that if a user uninstalls the Digi Yatra app, the data is deleted entirely. Additionally, airport systems automatically purge passenger data within 24 hours of the flight's departure. The Minister also said that Digi Yatra is designed solely for domestic passengers and does not apply to

international travelers. Meanwhile, the Income Tax Department also clarified that there is no such move by it as of now. Digi Yatra is a facial recognition technology used for contactless and seamless movement of passengers at different airport checkpoints.

**CB/Diwaker/0533**

**GAURAV** **EP-I**

**30.12.2024**

**AIIMS - CRITICAL CARE BLOCK**

All India Institute of Medical Sciences (AIIMS) will set up a Critical Care Block at the premises of the Trauma Centre. Talking to reporters in New Delhi today, Director of AIIMS, M. Srinivas, said that the 200-bedded Critical Care Block will provide treatment to patients who are in critical condition and need immediate treatment. He said that the budget has been allocated for the required infrastructure and the Critical Care Block will start functioning within the next two years. Mr. Srinivas added that it will reduce the burden on the emergency department at AIIMS, where 700 to 800 patients reach every day. The AIIMS director said the department is also working on the One AIIMS referral and Teleconsultation network. This will enable seamless patient movement between AIIMS across the country and other institutes of national importance. He said that more than 50 lakh patients visit annually for treatment and the department conducts three lakh operations per year.

**<><>DIPENDRA/ANAND/1623**

**GAURAV** **EP-II**

**30.12.2024**

**PAKISTAN ACCIDENT**

In Pakistan, at least 16 people were killed and over 22 others injured today in two separate road accidents. Pakistan's National Highways and Motorway Police officials said, 10 people were killed and over seven others injured when a passenger bus lost control and overturned on the motorway in Attock district, Punjab province. In another accident, earlier in the morning today, a passenger van and trailer collided with each other in Naushahro Feroze district of the country's southern Sindh province, leaving six people dead and 15 others wounded. According to reports, the accident took place in Kartarpur town of the district due to the overspeeding of the truck. <><><>**PKM/NET/1929 HRS**

**SKS NP-II**

**30.12.2024**

**BANGLADESH MYANMAR**

Bangladesh's interim government led by Professor Muhammad Yunus today said, it was in touch with both the Myanmar government and the rebel Arakan Army (AA), which has gained control over the 271-kilometer border shared by the two countries. During a visit to Teknaf, a southeastern area bordering Myanmar, Bangladesh Home Affairs Adviser Lt Gen (retd) Jahangir Alam Chowdhury told reporters that the entire 271-kilometre border is now under the control of the Arakan Army. On the other hand, the country is run by the Myanmar government. So Bangladesh is in touch with both the sides over the border situation, he added. Chowdhury said that Bangladeshi security forces were performing their duties at the frontier with caution and had not faced any problems yet. Chowdhury said, all security forces, including the (paramilitary) Border Guard Bangladesh [BGB], are performing their duties with utmost caution. The focus is on ensuring that law and order remain stable at all times. His comments came as media reports suggested Bangladesh mobilised additional forces on the borders as the AA drove out government troops from the region, virtually taking possession of Myanmar's Rakhine region.<>

**NET/0113 HRS**

**SHUKLA MP- II**

**31.12.2024**

**HOCKEY INDIA LEAGUE**

In the Hockey India League, the UP Rudras registered 3-1 win over defending champion Kalinga Lancers last night. Enrique Gonzalez was the sole scorer for the Lancers. Gonzalez had put the Lancers ahead in the 13th minute through a field strike before Kane Russell in the 45th minute converted a penalty corner and later Sudeep Chirmako in the 50th minute scored from a field effort to give UP Rudras a 2-1 lead. Russell again converted another penalty corner in the final minute of the game.

UP Rudras keeper James Mazarelo received the Player of the Match Award for his superb performance between the sticks.The win took Rudras to the top of the HIL 2024-25 points table whereas the Lancers are rooted to the bottom.

Today, Delhi SG Pipers will clash with Hyderabad Toofans at Rourkela. The match will begin at 8:15 PM.

**NET/0355**

**SHUKLA MP-I 31.12.2024**

**CBDT - EXTENSION**

The Central Board of Direct Taxes (CBDT) has extended the deadline of Vivad Se Vishwas Scheme from 31st December, 2024 to January 31, 2025. The extension allows taxpayers additional time to determine the amount payable as specified in the scheme. In her Budget speech in 2024, Union Finance Minister Nirmala Sitharaman announced the Vivad Se Vishwas Scheme, aimed at helping taxpayers resolve disputes with the income tax department. The scheme enables taxpayers to settle their outstanding tax liabilities by paying the disputed amount along with a specified percentage.

**CB/ANAND/0450**

**SHUKLA MP-II 31.12.2024**

**RUSSIA UKRAINE PRISONERS**

Russia and Ukraine have exchanged hundreds of prisoners of war in a deal brokered by the United Arab Emirates (UAE). Russian defence ministry said it has swapped 150 Ukrainian soldiers held captive for an equal number of Russian troops. Ukrainian President Volodymyr Zelenksy said, 189 Ukrainians have returned home. He added that those released included "defenders of Azovstal and Mariupol", the Chernobyl nuclear power plant and Snake Island. In May 2022, Russia declared victory after a months-long battle to conquer the south-eastern Ukrainian port city of Mariupol, with the last fighters defending the city's Azovstal steel plant having surrendered. Russian troops seized Chernobyl in the country's north-west at the beginning of their invasion of Ukraine in February 2022, but later handed back control of the plant to its employees. Snake Island was also seized in 2022 and the Ukrainian soldiers were taken prisoner, but later exchanged for Russian captives.

Ukraine said Moscow had released 3,956 people, including soldiers and civilians, in deals with Kyiv since the start of the conflict.

**CB/NET/0458**

The 18th edition of the India-Nepal military exercise 'Suryakiran' will begin at Saljhandi

of Rupandehi in Nepal today. The battalion-level joint military exercise focuses on jungle warfare, counter terrorism in difficult geography, and humanitarian aid in disaster management among others.

The 11th Gorkha Rifle of the Indian Army and Sri Jung Battalion of the Nepali Army are taking part in the two-week-long training. The joint military training is expected to foster professional collaboration, friendly relations and trust between India and Nepal. The previous edition of the joint exercise was held in Pithoragarh, last year.

**<><><>**

**SINGHAL DP-I 30.12.2024**

**REV NIRMALA- PRE BUDGET MEETING**

Union Minister for Finance and Corporate Affairs **Nirmala** Sitharaman today chaired the fifth Pre-Budget Consultation meeting with industry representatives in New Delhi, in view of the forthcoming Union Budget 2025-26. The meeting was also attended by secretaries of several departments **including the Finance, Investment and Public Asset Management, Economic Affairs,** Department for Promotion of Industry and Internal Trade and Chief Economic Adviser to the Union Government.

The Union Budget for the fiscal year 2025-26 is expected to be presented in Parliament on 1st February 2025. This will mark Finance Minister Sitharaman's eighth consecutive Budget presentation.

**<><>cb/RAHISUDDIEN/1259**